18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 21 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

# తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మునికృష్ణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్వీయూ సెనేట్ హాల్ నందు గురువారం నిర్వహించిన తిరుపతి నగర పాలక సంస్థ కౌన్సిల్ మీటింగ్‌లో పాల్గొన్న కార్పొరేటర్లు, అధికారులు. డిప్యూటీ మేయర్‌గా ఆర్.సి.మునికృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆర్.సి.మునికృష్ణను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్.శిరీష సన్మానించారు.



# చిత్తూరులో అందుబాటులోకి ఏబీసీ కేంద్రం

- వీధి కుక్కల జనాభా నియంత్రణకు పటిష్ట చర్యలు- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- వీధి కుక్కల నియంత్రణ మంచి పని- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వీధి కుక్కల జనాభా నియంత్రణ కోసం చిత్తూరు నగర పాలక సంస్థ వాహనాల షెడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "అనిమల్ బర్త్ కంట్రోల్" కేంద్రాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్,

మిగతా 2



# తీరు మారదు.. కలెక్షన్ తగ్గదు...

- పుంగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల కలెక్షన్ల హవా....
- పరోక్షంగా సహకరిస్తున్న కొందరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది..
- ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయంలోనే తిష్ట వేస్తున్న రైటర్లు...



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**
స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని రిజిస్టర్ కార్యాలయంలో కొంతమంది అధికారులు గండి పెడుతుంటే సబ్ రిజిస్టర్ కార్యాలయాల వెలుపల డాక్యుమెంట్లను రాస్తున్న డాక్యుమెంట్ రైటర్లు కూడా ప్రభుత్వ ఆదాయాన్ని ఏ విధంగా దోచుకోవా లో ఆ

మిగతా 2




## ఏపీఎన్జీవో సంఘంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఏపీ ఎన్జీవో సంఘం పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం అని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి రాఘవులు అన్నారు. ఈ నెల 19వ తేదీన చిత్తూరు పర్యటనకు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ఏపీ ఎన్జీవో సంఘంపై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీఎన్జీవో చిత్తూరు జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీఎన్జీవో సంఘంపై సామాజిక ముద్ర వేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా ప్రభుత్వం ఏదైతే ఉంటే ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని సంఘం ప్రతినిధిగా పెట్టుకుంటామని ఆరోపించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి అనేక వ్యాఖ్యలు చేయడం సూర్యనారాయణ వ్యక్తిత్వానికి వదిలేస్తున్నామన్నారు. సూర్యనారాయణ రావు తనవైఖరి ఇలాగే కొనసాగిస్తే ఉద్యోగుల తగిన రీతిన బుద్ధి చెప్తారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్యదర్శి వీజీ రఘు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ జె ప్రదీప్, ట్రెజరర్ మురళి, ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, పురుషోత్తం రెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేష్, సురేష్, ముఖ్య కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**వెదురుకుప్పం, మేజిక్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండమల్లీశ్వరి స్వామి ఆలయంలో ఫిబ్రవరి 26న జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ను ఆలయ కమిటీ ఆహ్వానించింది. గురువారం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రం అందించి శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాంబేడు గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ యాదవ్, గ్రామ కమిటీ కార్యదర్శి యుగంధర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ పాల్గొన్నారు.

## ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని శికారి కాలనీలో ఘనంగా ప్రపంచ సామజిక న్యాయ దినోత్సవంను పురస్కరించుకొన్నారు. ఐక్యరాజ్య సమితి ఫిబ్రవరి 20 న చట్టపరమైన ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవంను జరుపుకుంటారు. 2009 ఫిబ్రవరి 20 న తొలిసారిగా ప్రపంచ సామజిక న్యాయ దినోత్సవం జరుపబడింది. ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి, ఆనందకరమైన జీవితాన్ని అందించడానికి, పేదలకు బలహీన వర్గాలకు చెందిన వారికీ, ఉచిత న్యాయ సహాయంకు ఐక్యరాజ్య సమితి 2009లో ప్రపంచ సామజిక న్యాయ దినోత్సవంను రూపొందించి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కృష్ణమూర్తి, సీనియర్ అడ్వకేట్స్ ఎల్.భాస్కర్, అరిపుల్ల ఖాన్ ఆశవర్కర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్తగా బిడ్డల రమేశ్ యాదవ్



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా న్యాయవాది, బిడ్డల రమేశ్ యాదవ్ ను నారాలోకేష్ ప్రశంస పత్రం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ 16వ వార్డు బూత్ ఇన్చార్జిగా, తాను పార్టీ కోసం అహర్నిశలు శ్రమించానని, పార్టీ గెలుపు కోసమే తన సేవలు వినియోగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ యాదవ్ కు ఆయన స్నేహితుడు పార్టీ నాయకుడు టి.యన్ పాల్యం సుబ్బు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీలు అంటే తహశీల్దార్‌కు చులకన

**పుంగనూరు, మేజర్ న్యూస్:** బిజెపి ఎస్సీ సెల్ జిల్లా మోర్చా అధ్యక్షులు బి నరసింహులు దళిత నాయకులు కృపాకర్ గురువారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో నెలలో ఒకసారి ఎస్సీ ఎస్టీ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉన్న పుంగనూరు తాసిల్దార్ గత మూడు నెలలుగా ఎస్సీ ఎస్టీ కమిటీ సమావేశం నిర్వహించడం లేదన్నారు దీనివలన ఎస్సీ ఎస్టీల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు ఇదేవిధంగా కమిటీ సమావేశం నిర్వహించకపోతే దళితుల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలోతాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు ఇప్పటికైనా తాసిల్దార్ ప్రతినెల ఎస్సీ ఎస్టీ కమిటీ సమావేశం నిర్వహించాలని కోరుతున్నామన్నారు.

### నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను పెండింగ్ భూసేకరణ పనుల పురోగతి వేగవంతం : కలెక్టర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ప్రగతి కార్యక్రమంలో భాగంగా పిఎంజి ప్రాజెక్టు పనుల పురోగతిపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కేంద్ర రైల్వే శాఖ ఉన్నతాధికారులు, స్పెషల్ సిఎస్ రవాణా మరియు ఆర్ అండ్ బి, సీసీఎల్ఎ తదితర కార్యదర్శులు, ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లు, జెసిలతో మరియు సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరిస్తూ తిరుపతి జిల్లాలో నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న పట్టా, డికేటి భూములకు సంబంధించిన అవార్డు పాసింగ్ పూర్తి చేసామని తెలిపారు. సంబంధిత బిల్లులు సీఎఫ్ఎంఎస్ నందు అప్లోడ్ కు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచిస్తూ, పెండింగ్ నిధులపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు కలెక్టరేట్ భూ సేకరణ డిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికడదాం.. బాలలు అభివృద్ధికి తోడ్పడదాం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తిలో జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం రోజున జరిగే వివాహాలలో బాల్య వివాహాలు జరగకుండా నియంత్రించాలి అన్న సంకల్పంతో గురువారం ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట మండలం గుత్తివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలపై ర్యాలీ, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ర్యాలీలో బాల్య వివాహాలకు సంబంధించిన నినాదాలు చేస్తూ పురవీధులలో తిరిగి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవగాహన కలిగించడం అయినది. తరువాత సమావేశం ఏర్పాటు చేయగా మండల అధికారులైన ఎంఈఓ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయ బృందం పిల్లలు ప్రగతి సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రగతి సంస్థ గత 25 సంవత్సరాలుగా బాల్య వివాహాలు నిర్మూలనకై ప్రతి సంవత్సరం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ఎప్పటికప్పుడు బాల్య వివాహాల నిర్మూలనకై పనిచేస్తుందని, పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల ఎవరు కూడా బాల్య వాహాలకు గురి కాకూడదు అని, అందరూ బడిలో ఉండి చదువుకొని అభివృద్ధి లోకి రావాలని ఈ బాల్య వివాహ భూతాన్ని తరిమికొట్టాలని బాల్య వివాహాలు లేని సమాజాన్ని చూడాలని విద్యార్థులను కోరడమైనది. సర్పంచ్ మంజుల గారు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా కృషి చేస్తున్నామని బడికి రాని పిల్లలను బడిలో ఉంచి బాల్యవివాహాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మహిళా సంరక్షణ కార్యదర్శి బాల్యవివాహాల చట్టం గురించి చెప్పడం జరిగింది. హెచ్ఎం పురుషోత్తం. మాట్లాడుతూ మా పాఠశాల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉంటే వెంటనే స్పందించి నిలుపుదలకు కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరం పిల్లలందరూ బాగా చదువుకొని అభివృద్ధి లోకి రావాలని , కోరారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంది అని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100 కి గాని టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పడం జరిగింది. ప్రగతి సంస్థ ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాపా నాయుడుపేట క్లస్టర్ కోఆర్డినేటర్ సుభాష్ చంద్రబోస్, సి ఓ రాజేశ్వరి, సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, ఆశా వర్కర్ హంస పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల సాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** జాతీయ ఆహార భద్రతా పథకం, ఆహారం మరియు పోషకాహార భద్రత ద్వారా అమలు అవుతున్న చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు సాగును ప్రోత్సహించే పథకాలలో భాగంగా సంగనపల్లి,చీకటి పల్లి గ్రామాలలో చిరుధాన్యాల పంటల సాగు – యాజమాన్య పద్ధతులపై రైతులకి గురువారం నాడు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ ముఖ్యంగా చిరుధాన్యాలు అయినటువంటి రాగి, సామ, కొర్ర, వరిగలు, అరికలు పంటల ప్రాముఖ్యత, ఈ చిరు ధాన్యల



పంటలలో అధిక దిగుబడులు పొందడానికి పాటించవలసిన నూతన సాంకేతిక పద్ధతులు, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర నీటి యాజమాన్యం,సమగ్ర కలుపు యాజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం, ఆయా పంటలలో ఉండే నూతన వంగడాల గురించి, పంట వేసినప్పుటి నుంచి పంట కోత వరకు పాటించవలసిన పద్ధతుల గురించి వివరిస్తూ పంట కోత తర్వాత కూడా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాసెసింగ్ చేయడం ద్వారా ఈ చిరుధాన్యాల నుండి ఉప ఉత్పత్తులు తయారుచేసి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. వాటిని ఉపయోగించడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి వివరించి, అలాగే ఈ చిరుధాన్యాలు అన్ని రకాల నేలలలో కూడా తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో సాగు చేయొచ్చని ,నాణ్యమైన పంట దిగుబడిన పొందవచ్చు అని ప్రకృతి వ్యవసాయం ద్వారా ఈ పంటలు పండించడం ద్వారా రసాయనాలు వాడకుండా ఉండటం వల్ల నేల ఆరోగ్యాన్ని మన ఆరోగ్యాన్ని, వాతావరణ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రైతులకు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో కాసరంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**- పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మాధవుడు**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం కాసరం పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించినట్టు కాసరం పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మాధవుడు తెలిపారు. గురువారం చియ్యవరం గ్రామ సచివాలయంలో ఈ వైద్యపరీక్షలు నిర్వహించారని వివరించారు. పిహెచ్ సి పరిధిలో ప్రజలు పింక్ బస్సుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి,



షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కాసరం పిహెచ్ సి పరిధిలో ఈనెల 22న ఇలగనూరు, చోడవరం, 24న పెద్దకనపర్తి, పూడిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. అదే విధంగా తొట్టంబేడు పిహెచ్ సి పరిధిలోని బొనెపల్లి గ్రామంలో గల సచివాలయంలో గురువారం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాల్లో తొట్టంబేడు వైద్యాధికారి డాక్టర్ లహరిణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, ఎంపిటిసిలు వేమాలయ్య, రవీంద్ర నాయుడు, సర్పంచులు సిద్ధయ్య, కె.సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ రాజనాల, పంచాయతీ కార్యదర్శులు జి.హరిబాబు, అంకయ్య, స్థానిక నాయకులు రామానాయుడు, రామయ్య, ఎంపిహెచ్ఈఓ బాషా, పిహెచ్ఎన్ సంపూర్ణమ్మ, సూపర్వైజర్ ఎన్.ధనమ్మ, ఎంఎల్ హెచ్ పిలు పి.రెమల్య, సి.జలజ, ఏఎన్ఎంలు ఎం.రాజ్యలక్ష్మి, బి.రోజా, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఎపి బ్లైండ్ స్పోర్ట్స్ జట్టు

దక్కిలి సూర్య న్యూస్ : ఉత్తరప్రదేశ్లో ఈ నెల 24 నుంచి 28వ తేది వరకు నిర్వహించే అందుల జాతీయ స్థాయి జూడో పోటీలకు ఆంధ్రప్ర దేశ్కు చెందిన బ్లైండ్ స్పోర్ట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అందుల జట్టు పాల్గొంటున్నట్లు ఎపి బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు పచ్చూరి నరసయ్య తెలిపారు. గురువారం ఆయన వెంకటగిరిలో మీడియాతో మాట్లాడుతూ ఎపికి చెందిన బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందుల జూడో జట్టును ఎంపికచేసి జాతీయలో ఈ నెల 24 నుంచి జరగనున్న 13వ జాతీయ స్థాయి చాంపియన్ షిప్ కు ఎపికి చెందిన బ్లైం డ్ స్పోర్ట్స్ అసోసియేషన్ తరుపున ఈ జట్టును ఆ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయిలో ఆడి తమ సత్తా చాటుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముప్పాళ శేషగిరిరావు, ఇనగంటి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీపీఎస్సీ గ్రూప్- 2 మెయిన్స్ నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు

## : జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఈ నెల 23 న జరగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్- 2 మెయిన్స్ నిర్వహణ కు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ సంబందిత ముఖ్య పర్యవేక్షణ అధికారులను, ఇన్విజిలేటర్ లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 23 న జరగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్- 2 మెయిన్స్ నిర్వహణ కు సంబంధించి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఏ.పి.పి.ఎస్.సి అసిస్టెంట్ సెక్రటరీ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 23వ తేదీన ఆదివారం నిర్వహించే ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలకు జాయింట్ కలెక్టర్ ఓవరాల్ ఇంచార్జిగా ఉంటారన్నారు. పరీక్షల కోసం అవసరమైన స్టేషనరీని చెక్ లిస్ట్ ప్రకారం సిద్ధంగా




పెట్టుకోవాలన్నారు. జిల్లా నందు పరీక్షలు నిర్వహించే 13 పరీక్షా కేంద్రాల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జేసీ అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయాలని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గ్రూప్ -2 పరీక్షలు పేపర్ -1 ఉ. 10:00 గంటల నుంచి మ. 12:30 గంటల వరకు, పేపర్ -2 మ. 3.00 గం.ల నుండి సాయంత్రం 05.30 గం.ల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పేపర్ -1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 08:30 గంటల నుంచి 9.30 గంటల లోపు చేరుకోవలసి ఉంటుందని. పేపర్ -2 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మధ్యాహ్నం 01.30 నుండి 2.30 వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉంటుందని, అదనంగా గ్రేస్ పీరియడ్ ఉదయం మధ్యాహ్నం 15 నిమిషాలు వరకు మాత్రమే అనుమతి ఉంటుందని, కావున అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలిస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, తాగునీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, ఏపిపిఎస్‌సి అధికారులు, ముఖ్య అధికారులు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.





### కల్పవృక్ష వాహనంపై ధనలక్ష్మి అలంకారంలో

# శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 7 గంటలకు ధనలక్ష్మి అలంకారంలో కల్పవృక్ష వాహనంపై శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులను కటాక్షించారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 21వ తేదీన ఉదయం పల్లకీ ఉత్సవం, రాత్రి గజ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో పార్థసారధి, సూపరింటెండెంట్ పుష్పలత, ఆలయ అర్చకులు ఇతర అదికారులు పాల్గొన్నారు.





# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి శోభ: పుష్పాలతో అలంకరణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో పలు రకాలు పుష్పాలతో అలంకరణలతో భక్తులను



కనువిందు చేస్తున్నాయి. దేవస్థానంలో ప్రతి ప్రాంతాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. శ్రీకాళహస్తి పట్టణాన్ని నాలుగు దిక్కులు సుందరి కరుణ చేసి పట్టణ ప్రజలను కనువిందు చేస్తున్నాయి. శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నది సుందరీ కరణ పనులు పూర్తి కావడం జరిగింది.







# నేడు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్త కన్నప్ప ధ్వజారోహణం

## - బ్రహ్మోత్సవాలల్లో తొలి పూజ అందుకో నున్న భక్త కన్నప్ప

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాస వాసి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సర్వం సిద్ధం అయింది. పరమేశ్వరుని ప్రియ భక్తుడైన భక్త కన్నప్ప ద్వాజారోహణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించ నున్నారు. స్వామి వారి ధ్వజారోహణంకు ఒక రోజు ముందు గానే కన్నప్ప ధ్వజారోహణం చేసి భక్తునికి తొలిపూజ



అని భవుడు భక్త వల్లబుడని తెలిపే విధంగా కన్నప్పకు తొలి పూజ చేయనున్నారు. శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న భక్త కన్నప్ప కొండపై వెలసిన కన్నప్ప ఆలయం వద్ద ద్వాజారోహణ కార్యక్రమం నిర్వహించి మహేశ్వరుని మహా శివరాత్రి ఉత్సవాలకు సమస్త దేవగణాలకు వేద పండితులు ఆహ్వానం పాలకనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి నియోజకవర్గం ప్రముఖులు రాజకీయ నాయకులు అన్ని వర్గాల భక్తులు హాజరవు తున్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి : ఎమ్మెల్యే గురజాల

**గుడిపాల, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఎనిమిది నెలల్లోనే గుడిపాల మండలంలో రూ. 6.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం ఉదయం కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి గుడిపాల మండలం బొమ్మసముద్రం గ్రామంలో రూ. 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని, రూ. 10 లక్షల విలువైన రెండు సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న



నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన విద్యా వ్యవస్థను తీసుకొస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా కొత్తూరు, గొల్లమడుగు, పానాటూరు, వసంతాపురం, చీలాపల్లి, పేయనపల్లి, బసవపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్లు, చీలాపల్లి, బసవపల్లిలో రైతు భరోసా కేంద్రాలు, శ్రీరంగంపల్లిలో ప్రహరీ, చీలాపల్లిలో గ్రామ సచివాలయ భవనాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జీజేయం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

# డ్రోన్లతో దోమలపై దండయాత్ర : ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట నాయుడుపేట, మేజర్ న్యూస్:** పారిశుధ్యం మెరుగునకు టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి, దోమల బెడదను పూర్తిస్థాయిలో తొలగించే ప్రక్రియను కూటమి ప్రభుత్వం చేపట్టిందని సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఈ మేరకు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్. షేక్. ఫజ్జులులా ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలోని విన్నమాల ప్రధాన కాలువ, కరెంట్ ఆఫీస్ పక్కన లోతట్టు ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా పురుగుల మందు స్ప్రేయింగ్ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ చేసే కార్యక్రమాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ మాట్లాడుతూ మురికి గుంటలు, ఖాళీస్థలాలు,



కాలువ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికుడు వెళ్లలేని చోట్లకు సైతం డ్రోన్ల సహాయంతో స్ప్రేయింగ్ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా నిల్వ ఉన్న మురుగు నీటిలో లార్వా ఉత్పిత్తి కాకుండా, క్షేత్రస్థాయిలోనే దోమలనునియంత్రించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు పార్థసారథి, గూడూరు సుధీర్ రెడ్డి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రప్రభ వాహనంపై వాల్మీకేశ్వరుని చిద్విలాసం

## - శాస్త్రోక్తంగా యాగశాల పూజలు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీ సర్వమంగళ సమేత పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాహన సేవలు అంగరంగ వైభవంగా జరుగుతోంది. అందులో



భాగంగా మూడవ రోజైన గురువారం ఉదయం 5 గంటలకు యాగశాల పూజ, 10 గంటలకు శ్రీ పార్వతీ, పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం, సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ, పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభు వెలసిన శ్రీ వాల్మీకేశ్వర స్వామికి, శ్రీ మరగదాంబిగా అమ్మవారికి, శ్రీ దాంపత్య దక్షిణామూర్తి కి, శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం 7 గంటలకు చంద్ర ప్రభ వాహనం పై శ్రీ పల్లికొండేశ్వర స్వామిని, పల్లకి వాహనంలో శ్రీ మంగళా దేవిని అధీష్టించి పరిమళాలు వెదజల్లే పుష్పాలు, స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి, వివిధ రకాల హారతులు సమర్పించారు. రాత్రి 8 గంటలకు వేదమంత్రోత్సరణలు, మంగళ వాయిద్యాలు, కోలాట భజనలు భాణాసంచా శబ్దాల నడుమ చంద్ర ప్రభ వాహనంలో స్వామి, పల్లకిలో అమ్మవాఏలు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. చంద్ర ప్రభ సేవ ఉభయదారుగా సత్యవేడుకు చెందిన శ్రీ పల్లికొండేశ్వరాలయ మాజీ చైర్మన్ వి. ఎన్. పరమశివం, వి. ఎన్. తిరునీలకంఠం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. గ్రామోత్సవంలో కోలాట భజనలు, చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తులకు కనువిందు చేసింది. ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని విద్యుద్దీపాలంకరణలు, దేవతామూర్తుల విద్యుత్ కటౌట్ లు భక్తులకు ఆకర్షణగా నిలిచింది. శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ లత, సిబ్బంది పర్యవేక్షించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాణం ఉన్న శివలింగ క్షేత్రం ప్రపంచంలో ఇదొక్కటే

భారతదేశంలో పంచభూత లింగాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన వాయు లింగం క్షేత్రం శ్రీకాళహస్తి. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు స్వయంగా కొలువుదీరి ఉంటాడని, దీనికి నిదర్శనం ఈ లింగానికి ప్రాణం ఉండడమే అని అంటారు. సృష్టి స్థితి లయ కారకుడైన పరమేశ్వరుడికి అఖండ భారతదేశంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. ఒక్కో క్షేత్రంలో శివ లింగానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంటుంది. వీటన్నింటిలో ద్వాదశ జ్యోతి ర్లింగాల్లో ఒకటైన కాశీ క్షేత్రానికి, అక్కడ లింగ రూపంలో కొలువైన విశ్వనాథున్ని అత్యంత మహిమాన్వితంగా భావిస్తారు. కానీ ఆ క్షేత్రం కంటే కూడా మహిమ గల ప్రదేశంగా ఓ క్షేత్రాన్ని భావిస్తారు. అదే దక్షిణ కైలాసంగా పిలువబడే శ్రీకాళహస్తి క్షేత్రం. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున శ్రీకాళహస్తి ఉంది. భారతదేశంలో అత్యంత ప్రాచీనమైన, పంచభూత లింగాలలో నాలుగవది అయిన వాయు లింగం ఇక్కడ పూజలందుకుంటుంది. అద్భుతమైన భారతీయ వాస్తు కళకు ఈ ఆలయ నిర్మాణ శైలి అద్దం పడుతుంది. శ్రీ కృష్ణ దేవరాయలు కాలంలో నిర్మించిన గాలిగోపురం, చెక్కు చెదరని రీతిలో కనిపించే వెయ్యి కాళ్ల మండపాలు ఆలయంలో ప్రధాన ఆకర్షణలు. కళంకారీ కళకు శ్రీకాళహస్తి పెట్టింది పేరు.

**ప్రాణ వాయు శివలింగం:** ప్రాణ వాయు లింగం శ్రీకాళహస్తిలో గర్భగుడిలో కొలువై ఉన్న శివలింగానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ శివ లింగాన్ని ప్రాణం గల శివ లింగంగా భక్తులు విశ్వసిస్తారు. దీనికి ఓ ప్రత్యేక కారణం కూడా ఉంది. ఆలయం గర్భగుడిలో ఉండే అన్ని దీపాలు నిశ్చలంగా ఉన్నా శివలింగం ఎదురుగా ఉండే అఖండ జ్యోతి మాత్రం ఎప్పుడూ రెపరెపలాడుతూ ఉంటుంది. వాయు లింగంగా కొలువైన స్వామి వారి ఉఛ్వాశ నిశ్వాసల గాలి కారణంగా దీపం ఎల్లప్పుడూ రెపరెపలాడుతుందని నమ్ముతారు. ఇక్కడ శివలింగాన్ని మాత్రం అర్చకులతో సహా ఎవరూ కూడా తాకరు. ప్రాణ వాయులింగంగా పూజాలందుకునే ఈ లింగం తెల్లని వర్ణంలో ప్రకాశిస్తూ కనిపిస్తుంది. అందుచేత శ్రీకాళహస్తీశ్వరున్ని కర్పూర లింగం కూడా పిలుస్తారు. నవగ్రహ కవచంతో ఉండే ఈ శివలింగాన్ని ప్రతిరోజూ పచ్చ కర్పూరంతో అర్చకులు తాకకుండానే అభిషేకిస్తారు.

**శ్రీకాళహస్తి విశేషాలు:** శ్రీ అంటే సాలీడు, కాళ అంటే సర్పము, హస్తి అంటే ఏనుగు. ఈ మూడు మూగ జీవుల చేత పూజలందుకున్న కారణంగా ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అని పేరు వచ్చినట్లు పురాణ కథనం. సాలెపురుగు, పాము, ఏనుగుల ఆత్మలను తనలో విలీనం చేసుకుని స్వామి స్వయంభువుగా ఇక్కడ కొలువై ఉన్నట్లు చెబుతారు. ఈ క్షేత్రానికి దక్షిణ కైలాసం, సద్యోముక్తిక్షేత్రం, శివానందైక నిలయం, సత్య మహా భాస్కర క్షేత్రం అనే వివిధ పేర్లు ఉన్నాయి.



ఇక్కడ అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగా, స్వామివారు శ్రీకాళహస్తీశ్వరుడు పశ్చిమాబి, ముఖంగా దర్శనం ఇస్తారు. గణపతి ఉత్తర దిక్కుగా, దక్షిణా మూర్తి దక్షిణ దిక్కుగా ఉంటారు. ఈ ఆలయంలో తూర్పు ద్వారం గుండా ప్రవేశించి మొదట పాతాళ వినాయకుణ్ణి దర్శించుకుని తరువాత శ్రీకాళహస్తీశ్వరున్ని భక్తులు దర్శించుకుంటారు.

**భక్తుడికే అగ్రతాంబూలం:** కాళహస్తి గోపురం సాధారణంగా భక్తుడు ఎప్పుడూ భగవంతుని పాదాల చెంతన ఉంటాడు. కానీ శ్రీ కాళహస్తిలో ఇది భిన్నంగా కనిపిస్తుంది. పరమేశ్వరుడి పరమ భక్తుడైన కన్నప్పకు కొండపైన దేవాలయం ఉంటే, శ్రీకాళహస్తీశ్వరుడికి పాదాల కింద ఆలయం ఉంటుంది. అందుకే పరమేశ్వరున్ని భక్త వల్లభుడు అని కూడా పిలుస్తారు. మహాశివరాత్రి రోజున ఇక్కడ జరిగే బ్రహ్మోత్సవాల్లో తొలి పూజను కొండపై ఉన్న కన్నప్ప ఆలయంలో చేయడం విశేషం. పరమేశ్వరుడికి మహా భక్తులైన రోమస మహర్షి, ధూర్జటిల దేహాలను కూడా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సమాధి చేశారు.

**రాహుకేతు శాంతి పూజలు:** శ్రీకాళహస్తి క్షేత్రం అనగానే మొట్ట మొదటి గుర్తొచ్చేది రాహు కేతు శాంతి పూజలు. శ్రీకాళహస్తీశ్వరుడి ఉండే నవగ్రహ కవచం ద్వారా రాహు కేతువులతో పాటు గ్రహాలన్నీ పరమేశ్వరుడి అదుపులో ఉంటాయని నమ్ముతారు. ఇక జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి కూడా కేతువు వడ్డానంగా ఉంటాడు. సాధారణంగా శైవ క్షేత్రాల్లో నవగ్రహ మండపం విడిగా ఉంటుంది. కానీ ఇక్కడ నవగ్రహాలన్నీ కాకుండా కేవలం శనీశ్వరుడికి మాత్రమే మండపం ఉంటుంది.

**చెంగల్వ రాయుని ఆలయం:** శ్రీకాళహస్తి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని వల్లీదేవసేన సమేత చెంగల్వ రాయునిగా కొలుస్తారు. ఇక్కడ తప్ప దేశంలో మరెక్కడా సుబ్రహ్మణ్యేశ్వరుడికి ఈ పేరు ఉండదు. అదే విధంగా ఆలయంలో ఉండే మరో ప్రధాన ఆకర్షణ సహస్ర నామ మండపం. శ్రీకాళహస్తి ఆలయంలో ఎక్కడా ఆకాశం కనిపించదు. కానీ ఈ మండపంలో ప్రత్యేకంగా కేటాయించిన గుర్తులు వద్ద నిలబడి చూస్తే స్వామి శిఖరం, అమ్మవారి శిఖరం, భక్త కన్నప్ప ఆలయ శిఖరాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ మండపంలో ధర్మరాజు, యమధర్మరాజు, చిత్ర గుప్తుడులు ప్రతిష్టించిన శివలింగాలు కూడా కనిపిస్తాయి. ఎన్నో ప్రత్యేకతలు, విశిష్టతలతో శ్రీకాళహస్తి క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక గమ్యస్థానంగా మారింది. రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక క్షేత్రమైన తిరుమల నుంచి కేవలం 40 కిలోమీటర్ల దూరంలో శ్రీకాళహస్తి క్షేత్రం ఉంది. కాబట్టి తిరుమలకు వెళ్లే టూరిస్టులు, భక్తులు శ్రీకాళహస్తిని కూడా సందర్శిస్తుంటారు.

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్**

## వికసిత్ భారత్-2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుదాం

**– ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మెన్ లంకా దినకర్**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసితభారత్ 2047 – సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో నిర్వహించే కార్యాచరణ ద్వారానే చిత్తూరు జిల్లా పరిధి లోని ఇప్పుడున్న సవాళ్లను అధిగమించి విజయవంతంగా " వికసిత చిత్తూరు జిల్లా " గా రూపుదిద్దవచ్చు అనే లక్ష్యంతో సమీక్ష జరిగింది. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరము నందు ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, కె మురళి మోహన్, నగర మేయర్ అముద, డి ఆర్ ఒ మోహన్ కుమార్ లతో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిద పథకాలపై ఇదివరకే 13 జిల్లాలలో సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరిగిందని,చిత్తూరు జిల్లా నందు 14 వ సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించడం మన లక్ష్యమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో మన దేశ అభివృద్ధిని ముందుకు నడుపుతున్నారని, మన రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు దేశంలో అగ్రగామి రాష్ట్రంగా, అన్నీ రంగాల్లో ముందుండే విదంగా తయారు చేసేందుకు విజన్-2047 కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో విజన్ – 2047, స్వర్ణకుప్పం-2029 కార్యక్రమాల్ని ప్రారంభించారన్నారు. జిల్లాలో ఉపాది హామీ పథకం కింద 150 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో రోడ్లు నిర్వహణ బాగా జరుగుతుందని, మునిసిపాలిటీలకు సంబందించి అనుసందాన రోడ్లు లేవని, రోడ్లతో పాటుగా కాలువలను నిర్మించడం ద్వారా ప్రజలకు ఉపయోగపడుతుందని, దోమలు, వాటి ద్వారా వాచ్చే ఇన్ఫెక్షన్లు వంటి దారికి చెరవని ఈ సమస్యలను క్షేత్ర స్థాయికి తీసుకొని వెళ్ళి రోడ్లు, కాలువలు నిర్మాణానికి సహాయపడాలని, ఎన్ టి ఆర్ అడవి పల్లి రిజర్వాయర్ పనులు 82 శాతం పూర్తయ్యాయని ఈ రిజర్వాయర్ పూర్తి చేయడం ముఖ్యమంత్రి సంకల్పమని ఇందుకు అవసరమైన నిధుల కేటాయింపుకు కృషి చేయాలని ఇరవై సూత్రాల ఛైర్మన్ ను కోరారు. సమావేశంలో జిల్లా అధికారులు సిపిఓ సాంబ శివారెడ్డి, డ్వామా పిడి రవికుమార్, పి ఆర్,ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈలు చంద్ర శేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, డిపిఓ సుధాకర్ రావు, ట్రాన్స్కో ఎస్ ఈ ఇస్మాయిల్, డి ఆర్ డిఏపిడి శ్రీదేవి, డి ఎస్ ఒ శంకరన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యలపై అధికారులు శ్రద్ధ చూపాలి : ఎమ్మెల్యే పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ చూపాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ కోరారు. గురువారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నియోజవకర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం కావస్తున్నా పేద ప్రజలు కార్యాలయ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని లోపం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. చిన్న సమస్యలు కూడ పరిష్కారం కావడం లేదన్నారు. పేదలను ఇలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించడం సరికాదన్నారు. సాధ్యమైనంత వరకు వారి సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వం వారి సంక్షేమం సమస్యల పరిష్కారం చిత్త శుద్దతో ఉన్నట్లు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఉన్న ఎంఎల్ఏని శవరాత్రి సందర్భంగా తమ గ్రామాల్లోని శివాలయంలో జరిగే ప్రత్యేఉక కార్యక్రమంఆల్లో పాల్గొనాలని ఆయా గ్రామాల నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇటీవల అశోక్ నగర్‌లో మృతి చెందిన విడవలూరు డేవిడ్ కుంటుంబానికి ఐదు వేల రూఆపయల ఆర్ధిక సాయం వార్డు నాయకుల ద్వార అందచేశారు.



## శక్తి క్షేత్రంలో రెండవ రోజు లక్ష కుంకుమార్చన

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో రెండవ రోజు లక్ష కుంకుమార్చన సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు రెండవ రోజున కుంకుమార్చనకు 151 మంది దంపతులు పాల్గొన్నారు ఉదయాన్నే వేద పండితులు గోవర్ధన శర్మ ఆలయ ప్రధాన అర్చకుడు గంగిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు వివిధ రకాల పూలతో అలంకరణ నిర్వహించారు. అనంతరం లక్ష కుంకుమార్చన ప్రాంగణంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ముందు దంపతులను కూర్చున్న వ్యక్తి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చన అనంతరం ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఉభయ దారులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించి శాలబాలతో సత్కరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అమ్మవారి ఆలయం నందు రెండవ రోజున 151 మంది పాల్గొని కృపకు పాత్రులు అయ్యారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలందించారు.



## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంను పగడ్బందీగా అమలు చేయండి

**– కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరిక్షల నిషేద చట్టం 1994 ను జిల్లా లో పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి, డిసిహెచ్ఎస్ డా ప్రభావతి తో కలసి "ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతలో పిసిపిఎన్ డిటి చట్టం" యొక్క ఆవశ్యకత మరియు మెడికో లీగల్, లైంగిక వేధింపులపై సమావేశం నిర్వహించగా వైద్యాధికారులు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం, పిసి%డ%పిఎన్డిటి కమిటీ మరియు ఎన్జీవోలు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి 1000 మంది మగ శిశువులకు 954 మంది ఆడ శిశువులు ఉన్నారని, ఆడ పిల్లలను కాపాడు కోవలసిన భాద్యత మనందరి మీద కలదన్నారు. ఇందుకు జిల్లాలో పి.సి.పి.ఎన్.డి.టి చట్టమును పటిష్టంగా అమలు చేయుట కొరకు న్యాయ శాఖ, పోలీసు శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చట్టవిరుద్దమైన కార్యకలాపాలైన లింగ నిర్ధారణ పరీక్షలు,



భ్రూణహత్యలకు పాల్పడిన వారు చట్టపరమైన, న్యాయపరమైన శిక్షలు అమలు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ, పోలిసు, విజిలెన్స్ శాఖల వారు ప్రతినిత్యం గర్భస్థ పిండ లింగ నిర్ధారణకు పాల్పడుచున్న వారిపై నిఘా ఉంచాలన్నారు. క్షేత్ర స్థాయిలో పిసి, ఎన్ డి టి చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి ప్రజలకు చట్టంలోని శిక్షలు, జరిమానాల గురించి అవగాహన కల్పించాలన్నారు, ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రములు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు, ఈ నెలకు ఎన్ని కొత్తగా ధరఖాస్తులు చేసుకున్నారు ఈ సమావేశంలో డి ఈ ఓ వరలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, ఇతర సంబంధిత శాఖల అధికారులు మెడికల్ ఆఫీసర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంజీఎం ఆసుపత్రికి ఈఎస్ఐ అనుమతి ఇవ్వండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంజీఎం ఆస్పత్రికి ఈఎస్ఐ అనుమతి ఇవ్వాలని శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టరు గుడ్లూరు మయూర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విజయవాడలో గురువారం రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంజీఎం ఆస్పత్రి పరిసరాల్లో సుమారు 30 వరకు పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఈ పరిశ్రమల్లో సుమారు 20వేల మంది కార్మికులు పని చేస్తున్నారని. ఈ ఆస్పత్రిలో ఈఎష్ఐ అనుమతి ఇస్తే కార్మికులకు ఎంతో ఉపయోగం ఉంటుందని గుడ్లూరు మయూర్ ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ కు వివరించారు. ఇందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సానుకూలంగా స్పందించారు. త్వరలో శ్రీకాళహస్తికి వచ్చి ఎంజీఎం ఆస్పత్రికి వచ్చి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ ను గుడ్లూరు మయూర్ శ్రీకాళహస్తీశ్వర స్వామి శేష వస్త్రంతో సన్మానించి. స్వామి అమ్మవార్ల తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## సుద్దుగుంట గ్రామాన్ని తనిఖీ చేసిన హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు, రాష్ట్ర మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ నియోజకవర్గంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడంతో, కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్దుగుంట గ్రామా0కుండపోత వర్షం కురిసినా, సాధారణ వర్షం కురిసినా, ఇంటిలో ఇళ్లలో నివసించలేని పరిస్థితిలో ఉంటూ ఉరుస్తున్నా, పెచ్చులు ఊడి పడుతున్నా, అదే ఇంటిలోనే నివాసముంటున్న నిరుపేదలను పరామర్శించి, కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టడానికి అవసరమైన చర్యలు చేయడానికి గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ డిఈకి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారం ప్రతి ఇంటిని తనిఖీ నిర్వహించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల ప్రెసిడెంట్ విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజేష్ జన్మదిన వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సత్యవేడు వైకాపా సమన్వయకర్త నూకతోటి రాజేష్ జన్మదిన వేడుకలు తిరుపతిలో అత్యంత వైభవంగా గురువారం జరిగాయి. రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని వెదురుకుప్పం మండలం నుండి వైసీపీ నాయకులు తిరుపతి లోని రాజేష్ స్వగృహములో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌లో ఫింగర్ ఫ్రింట్ స్కానింగ్ ప్రారంభం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు గురవారం సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఫింగర్ ఫ్రింట్ స్కానింగ్ విదానం ప్రారంభమైంది. దీంతో అను మానితులు లేక ముద్దాయిల ను కంప్యూటర్ ద్వారా స్కానర్ ఉపయోగించి వారి యొక్క ఫ్రింగర్ ఫ్రంట్ నమోదు చేసే కార్యక్రమాన్ని సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళిక్రిష్ట చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ సై.బ్రహ్మ నాయుడు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊసప్ప మృతి పార్టీకి తీరని లోటు

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం మండలం మోట్లచేను పంచాయతిలో సెక్షన్ ఇన్చార్జ్, శెల్వరాజ్ తండ్రి ఊసప్ప అకాల మరణం పార్టీకి తీరని లోటు అని కుప్పం మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ బాధాకరం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ ఉసప్ప ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ పార్థివ దేహానికి తెదేపా నాయకులు నివాళులు అర్పించారు. ప్రతి కార్యకర్త విషాదం లోను తెదేపా నాయకులు భాగస్వాములు అవుతూ కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటూ ఆర్థిక సహాయం సైతం చేస్తూ అండగా నిలుస్తున్నారు.

## నేడు బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తొట్టంబేడు ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఇంటర్వ్యూలు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతాయన్నారు. ఈ ఇంటర్వ్యూలకు తనతో పాటు బ్యాంకు అధికారులు హాజరు అవుతారన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు తప్పకుండా ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు.

### భక్తులకు నిస్వార్థంగా సేవలందించండి : డిఎస్పీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ నిస్వార్థంగా సేవలందించాలని శ్రీకాళహస్తి డిఎస్పి లక్ష్మీనరసింహమూర్తి కోరారు. శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జరుగుతున్న గైడ్ కెప్టెన్ల ట్రైనింగ్ కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి నరసింహమూర్తి మాట్లాడుతూ సైబర్ నేరాలు, సెల్ ఫోన్ల వినియోగం వల్ల జరిగే అనర్ధల గురించి అయన అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లీడర్లు ట్రైనర్ శకుంతలమ్మ, ట్రైనర్ ధనలక్ష్మి, కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, రాష్ట్ర సహాయ కార్యానిర్వాహక కమీషనర్ ఎన్. కోటేశ్వరరావు, జిల్లా క్వారర్ మాస్టర్ మునిరత్నం, యూత్ కమిటీ చైర్మన్ అజారుద్దీన్, డిఓసీ సతీ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో పర్యాటక, ఆతిథ్య రంగ అభివృద్ధికి అవకాశాలు ఎక్కువ: స్పెషల్ సిఎస్ అజయ్ జైన్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** పర్యాటక, ఆతిథ్య రంగాల అభివృద్ధికి తిరుపతి జిల్లాలో పుష్కల అవకాశాలు ఉన్నాయని స్పెషల్ సిఎస్ టూరిజం అజయ్ జైన్ వారు సమీక్షిస్తూ తెలుపగా పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు సమన్వయంతో చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. గురువారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన ఆం.ప్ర రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హౌసింగ్) పర్యాటక శాఖ అజయ్ జైన్‌కి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ జెసి శుభం బన్సల్ సాదర స్వాగతం పలికారు. అనంతరం స్పెషల్ సిఎస్ పర్యాటక ఆతిథ్య రంగ అభివృద్ధిపై సమీక్షించారు. అట్మాస్ఫియర్ బ్లూ గ్రూప్ వారు రిసార్ట్స్ ఏర్పాటుకు సంబంధించి అందుబాటులో ఉన్న భూములను పరిశీలన చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ సంబంధించిన యాక్టివిటీస్ పై వాటి స్థలాల అంశాలపై సమీక్షించారు. అలాగే స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కు సంబంధించి పలు అంశాలలో పురోగతి సరిగా లేదని దాని సక్రమ నిర్వహణకు, వివిధ శాఖల సమన్వయం కొరకు అడ్మినిస్ట్రేటర్‌గా జెసిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారిని దర్శించుకొనడానికి వచ్చే భక్తులు, పర్యాటకులు కనీసం రెండు మూడు రోజులు జిల్లా నందు బస చేసి పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా చేసేందుకు చేపడుతున్న పలు ప్రణాళికలపై చర్చించారు. అలాగే అరకు కాఫీ యూనిట్లు తిరుపతి పట్టణం నందు రెండు తిరుమల నందు ఒకటి గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ మరియు టిటిడి సౌజన్యంతో చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ల

## ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల...హర్షనీయం

### - మైనారిటీల పక్షపాతి... సీఎం చంద్రబాబు నాయుడు




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇమామ్, మౌజన్లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం విడుదల చేయడం హర్షనీయమని చిత్తూరు మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి మరియు సంక్షేమం టిడిపి పార్టీతోనే సాధ్యమన్నారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే లేని విధంగా ఆనాడు ఇమామ్ మోజన్లకు గౌరవ వేతనం ప్రవేశ పెట్టి అందించిన ఘనత మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే దక్కుతుంది అన్నారు. ఇన్ని రోజులు నెలకు ఇమాములకు రూ. 5వేలు, మోజన్లకు రూ. 3వేలు ఇస్తున్న గౌరవ వేతనాన్ని ఈ పవిత్ర రంజాన్ మాసం నుండి ప్రతినెల నెలకు ఇమాములకు 10,000 చొప్పున మౌజనులకు 5000 చొప్పున ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం శుభ పరిణామం అన్నారు అంతేకాకుండా గడిచిన ఆరు నెలల్లో పెండింగ్లో ఉన్న అన్ని గౌరవ వేతనాలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం 45 కోట్ల రూపాయలను విడుదలకు ఉత్తర్వులు చేయడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినప్పటి నుంచి ముస్లింలకు ఇచ్చే సంక్షేమ పథకాలు వైపు ముగ్గు చూపుతూ ప్రతి ఏడాది రంజాన్ మాసంలో అందించే రంజాన్ తోఫాను కూడా ఈ ఏడాది రానున్న రంజాన్ పండుగకు ఇస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి చెప్పడం చాలా సంతోషకరం అన్నారు. అలాగే గడిచిన ఐదు సంవత్సరాల్లో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకుండా జగన్ ప్రభుత్వం వ్యవహరించడం వల్ల ముస్లిం మైనారిటీలు అభివృద్ధి చెందలేదని ఎంతో నష్టపోయినామని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చిన తొమ్మిది నెలల్లోనే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లిం మైనారిటీ సోదరి సోదరీమణులకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించడం జరుగుతుందని చిత్తూరు నగర మైనారిటీ కమిటీ నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు రంజాన్ మాసంలో సాయంత్రం పనివేళలో ఒక గంట ముందుగా ప్రార్థనకు వెళ్లడానికి మినహాయింపు ఇవ్వడం హర్షనీయమన్నారు. అన్ని విధాలుగా ముస్లిం మైనారిటీలకు పక్షపాతిగా ఉన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫారుక్ సాహెబ్ , రాష్ట్ర మైనారిటీ సలహాదారులు షరీఫ్ సాహెబ్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌లకు ముస్లిం నగర మైనారిటీ నాయకుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ భాయ్, అత్తు భాయ్, అన్సర్ భాయ్, గౌస్ బఖష్, జీలని, గౌస్ బాషా, టైలర్ బాషా, రఫీ, సిరాజ్, మూసా పాల్గొన్నారు.




## రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు సుబ్బ రాఘవ రెడ్డి : ఎమ్మెల్సీ మేరుగ

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని చెరగని ముద్ర వేసుకున్న ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు సుబ్బరాఘవ రెడ్డి అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు.సుబ్బరాఘవ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు.గురువారం చిట్టమూరు మండలం ఆరూరులో ఉత్తరక్రియల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు.నాడు రాజకీయాలలో సుబ్బరాఘవ రెడ్డి పాత్రపై పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.రాజకీయాలకు మార్గదర్శకుడిగా,ఆరూరులో పెద్ద దిక్కుగా ఉన్న సుబ్బరాఘవ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయనతో పాటు ఎన్డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వైయస్సార్పీపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,చిట్టమూరు మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి,సీనియర్ నాయకులు వాకాటి అష్విన్ రెడ్డి, చిట్టమూరు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, చిట్టిరెడ్డి దంపతులు,అనిల్ రెడ్డి,లోకేష్ రెడ్డిలతో పాటు పార్టీలకతీతంగా పలువురు ప్రముఖులు,నాయకులు సుబ్బరాఘవ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి,నివాళులర్పించి, సుధాకర్ రెడ్డి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### శివాలయానికి తాత్కాలిక చైర్మెన్‌గా ముప్పాళ శ్రీహరి రెడ్డి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో రైల్వే స్టేషన్ సమీపంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సామెత శ్రీ నాగేశ్వర స్వామి ఆలయం లో జరిగే మహా శివరాత్రి బ్రమ్మోత్సవాలను పురస్కరించుకొని తాత్కాలిక ఉత్సవ కమిటీని నియమిం చడం జరిగింది, ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. విజయశ్రీ క్యాంపు కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో ఎమ్మెల్యే పాల్గొని శివాలయం ఉత్సవ కమిటీ పేర్లను ప్రకటించారు. ఈ కమిటీలో తెలుగుదేశం పార్టీ కి చెందిన ముప్పాళ్ల శ్రీహరి రెడ్డిని తాత్కాలిక ఛైర్మన్‌గా ఆయన తొపాటు కమిటీ సభులుగా నలజాం రాము,మాముడూరు శాంతి, మాటిరెడ్డి సాయి కిరణ్ పట్టుపల్లి రాజశేఖర్,చెన్నం శ్రీనివాసులు,ఉన్నారు వీరితో పాటు బిజెపి కన్వీనర్ తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి కూడా సభ్యు లుగా ఉంటారని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సమావేశం లో టిడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకు తోట రమేష్, కార్యదర్శి కిషోర్, పచ్చవ మాధవ్ నాయుడు, శ్రీనివాసులునాయుడు, కాళంగి ప్రభాకర్, కొమరంజేరి శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ మేయర్‌కి సన్మానం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్డీఎ భాగస్వామి మిత్రులు ఆర్సీ మునికృష్ణ పదవి బాధ్యతలు స్వీకరణ సందర్భంగా ఘనంగా దుశ్శావాలతో సత్కరించి అభినందించిన బిజెపి అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతిని తలపించేలా ఆవుల పబ్బం



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని పరికి దొన పరిసర ప్రాంతాల్లో గురువారం నిర్వహించిన ఆవుల పబ్బం సంక్రాంతి పండుగను తలపించింది సాధారణంగా సంక్రాంతి రోజున పశువులకు అలం కరించి ఊరేగిస్తారు అయితే ఆ పండుగకు మండలం లోని 12 గ్రామాల ప్రజలు దూరంగా ఉంటారు పరికిద్దొన ఆమెని గుంట గడ్డం వారి పల్లి పంచా యతీలకు చెందిన 12 గ్రామాల్లో పండుగ వాతా వరణం నెలకొంది రైతుల తయారు చేయబడ్డ చాందిని బండ్లు చూపరులను ఆకట్టుకున్నాయి కాటమరాజనం నెలకొల్పి పరిశోధనకు చేరుకొని అక్కడ స్వామివారికి పూజలు నిర్వహించారు గ్రామాలు విడిచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళిన వారందరూ ఆవులు పబ్బానికి రావడంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది రెండు రోజులపాటు జరిగే ఆవులపబ్బంలో పలువురు ప్రముఖులు పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## రుణమేళాలో 12 గ్రూపులకు రూ.2 కోట్ల పంపిణీ



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 12 స్వయం సహాయక సంఘాలకు, 8 గ్రూపులకు రూ.20 లక్షలు చొప్పున, మరో 4 గ్రూపులకు గాను 8లక్షలు చొప్పున 2 కోట్ల రూపాయలు అందజేశారు .మహిళలను లక్ష దుకారులను చేయడమే దేయమని మహిళలు పారిశ్రామిక వ్యక్తులుగా ఎదగాలని మహిళలు ఎవరు పైన ఆధారపడకుండా వాళ్లు కాళ్లపై వాళ్లు నిలబడి కుటుంబాన్ని ముందుకు తీసుకోపోవడమే చేయమని మహిళలు అన్నిటిలోని ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ గిరి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాకేష్,వెలుగు సిబ్బంది ఎ.పి. ఓ లావణ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బ్యాంకర్ల సమావేశం



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికోసం ఈనెల 21న బ్యాంకర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లీల మాధవి గురు వారం ఒక ప్రకటనలు తెలిపారు స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించే సమావేశంలో బ్యాంకర్లు వివిధ కార్పొ రేషన్ల కోసం రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ ర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురు వారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 32 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, సురేష్, వెంకటరమణ యాదవ్, ఉదయ్, హేమంత్ కుమార్, దినేష్, వెంకటేష్, శీను, మనీ,ముని చంద్ర, సాయి, చందు, రాజా, సోము, వీర మహిళలు, కవిత, బత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 98 మద్యం సీసాలు స్వాధీనం ముగ్గురు నమోదు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** 98 మద్య సీసాలు, తొమ్మిది బీరు బాటలు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురు వారం పల్లిపట్టు క్రాస్ రోడ్డు, కేఎం పురం గ్రామం, కొల్లగుంట క్రాస్ రోడ్డులో బెల్టుషాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. ముగ్గురిని అరెస్ట్ చేసి 98 క్వార్టర్ బాటిళ్లు, 9 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. 3 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు అపహరణ

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట పిచ్చిరెడ్డి తోపు లో పల్లంపత్తి. జయమ్మ అనే వృద్ధు రాలి మెడలోని 2.5 సవర్ల బంగారు గొలుసును గురువారం గుర్తుతెలియని వ్యక్తి తెంచుకొని పరారయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం ఉదయం సమయంలో ఇంటి బయట కూర్చుని ఉన్న వృద్ధురాలు, పల్లంపత్తి. జయమ్మ, మెడలో మూడు సవర్ల గొలుసును పహరించి పరారు అయ్యాడు అని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి మోటర్ సైకిల్ పై వచ్చి జయమ్మ మెడలోని 2.5 సవర్ల బంగారు చైను లాక్కొని వెళ్లిపోయినట్లు జయమ్మ కుమారుడు పల్లంపత్తి మస్తాన్ రెడ్డి తండ్రి నాగూర్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాయుడుపేట టౌన్ పోలీసులు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు




**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సాబీర్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు.

## విశ్రాంత ఉపాధ్యాయులు రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన శ్రీసిటీ అధినేత



**చిట్టమూరు మేజర్ న్యూస్:** చిట్టమూరు మండలం అరవపాలెం ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు తుమ్మల రాజయ్య బుధవారం మృతి చెందారు.తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు మరణ వార్త తెలుసుకున్న శ్రీసిటీ అధినేత రవి సన్నారెడ్డి గురువారం రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులర్పించారు. నాయుడు పేట మండలం గొట్టిప్రోలులో నివాస ముంటున్న భార్య జయమణి, కుమారుడు జాన్సన్,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సమాజంలో గురువు స్థానం గొప్పది.గురువు అందించిన విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగిన వాళ్ళు ఎందరో..అందులో కొందరు గురువును మర్చిపోలేదు.శ్రీసిటీ అధినేత రవి సన్నారెడ్డి ఆకోవకు చెందిన వారని ప్రస్తుతం చర్చనియాంశమై,ప్రశంసలందుకున్నారు.ఆకలిగా ఉన్నప్పుడు దొరికిన అన్నం,అలిసిపోయినప్పుడు దొరికిన నీడ,దుఃఖంలో ఉన్నప్పుడు ఓదార్చిన బందాలు,కష్టంలో నేనున్నానని భరోసా ఇచ్చే



బంధాల విలువ వెలకట్టలేనివి.మానవ సంబంధాలు కనుమరుగుతున్న కాలంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువు మరణ వార్త విని ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఉన్నత స్థానంలో ఉన్నా గురువు స్థానం పదిలమని తెలియజేశారు. అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా పేరొందిన శ్రీ సిటీ అధినేత రవి సన్నారెడ్డి ఢిల్లీకి రాజైనా గురువుకు శిష్యుడని నిరూపించారు.ఆయన గురువుకు ఇచ్చిన గౌరవం, కుటుంబాన్ని ఓదార్చిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశమై, ఆచరణకు దారి చూపేలా ఆలోచింపచేసింది.కన్న తల్లి దండ్రులను,పుట్టిన ఊరును, చదివిన పాఠశాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శ్రీసిటీ అధినేత రవి సన్నారెడ్డి చిన్ననాటి గురువులను గుర్తు పెట్టుకుని కుటుంబాన్ని పరామర్శించడం ఉన్నత విలువలు, వ్యక్తిత్వం కలిగిన వారుగా మరోమారు ప్రసిద్ధి కెక్కారు.కష్టాల్లో ఉన్న కుటుంబంలో ఎన్ని బాధలు, ఇబ్బందులున్నా అక్షరాభ్యాసం చేసి,విద్యాబుద్ధులు నేర్పిన సామాన్య గురువు కుటుంబాన్ని ఉన్నత స్థానంలో ఉండి పరామర్శించినప్పుడు వచ్చే కిక్కే వేరప్పా..గురువు స్థానానికి దక్కే అరుదైన గౌరవం ఇదేకదా.

## పిల్లల్లకు సువర్ణ అవకాశం

**జీ తెలుగు డ్రామా జూనియర్స్**

**సీజన్ 8 ఆడిషన్స్ ఈనెల 23న, మన తిరుపతిలో**




**వెంకటగిరి మేజర్‌న్యూస్ :** ప్రతిభావంతులను ప్రోత్స హిం చేందుకు ఎల్లప్పుడూ ముం దుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయ వంతంగా కొనసాగుతున్న సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 8 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 7 సీజన్‌లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. – డ్రామా జూనియర్స్ సీజన్ 8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (ఫిబ్రవరి 23న) రోజు, హెటల్ %ూూ=% గ్రాండ్, జయశ్యామ్ రోడ్, సెంట్రల్ బస్టాండ్ వెనక, టాటా నగర్, తిరుపతి నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9032581717 నెంబర్కి కాల్ చేయవచ్చు.

## మున్సిపాలిటీలో సమస్యల పై కాల్ చేయండి: కమిషనర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపా లిటీ పరిధిలో తాగునీటి సరఫరా, డ్రైనేజ్ కాలువల శుభ్రం, చెత్త సేకరణ సమస్య లు ఏదైనా ఉంటే తనకు కాల్ చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కుప్పం మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 9849901049 నెంబరుకు కాల్ చేసి సమస్య చెప్పిన వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## పుష్పపల్లకి విజయవంతానికి అందరూ సహకరించండి: సీఐ సోమశేఖర్ రెడ్డి



**వి.కోట, మేజర్‌న్యూస్:** శ్రీవీరాంజనేయ స్వామి పుష్పపల్లకి శుక్రవారం సందర్భంగా సి.ఐ సోమశేఖర్ రెడ్డి పత్రికేయుల సమావేశం నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం జరుగుటకు సహకరించాలన్నారు. సిసి కెమెరాలతో పాటు పోలీసులు పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.శు క్రవారం సాయంత్రం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కుప్పం వైపు నుంచి వచ్చే వాహనాలు వై.యస్. ఆర్ సర్కిల్ నుంచి పత్రపల్లి వైపుగా వెళ్లి కొత్త హైవే మీదుగా ప్రయాణించి కస్తూరినగరంకు చేరుకోవాలి..పలమనేరు వైపు నుంచి వచ్చే వాహనాలు అంబేద్కర్ సర్కిల్ నుంచి బైరుపల్లి క్రాస్ మీదుగా వెళ్లి పాతూరు-అన్నవరం క్రాస్ -వైపు వెళ్లాల్సి ఉంటుంది...రేపు సాయంత్రం 6 నుంచి శనివారం ఉదయం దాకా ఏ ఒక్క టువీలర్....ఫోర్ వీలర్ కాని అంబేద్కర్ సర్కిల్ -వైఎస్సార్ సర్కిల్ లోపలోకి వెళ్లేందుకు వీల్లేదని...ప్రజలు వాహనదారులు సహకరించాలని సీఐ సోమశేఖర్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో జరిగే పుష్పపల్లకి ఈ సారి కూడా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలన్నారు.

## మంత్రి లోకేష్‌ని కలిసిన జిల్లా గ్రంధాలయ సంగం నాయకులు

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** విద్య, ఐ. టి శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్‌ని తిరుపతి పర్యటనలో చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంఘం తరపున టి.రవీంద్ర బాబు మరియు తిరుపతి గ్రేడ్ -1 గ్రంథాలయ అధికారి శివ ప్రసాద్ కలిసి గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలపై లేఖ ఇవ్వడమైనది. నారా లోకేష్‌తో ఉద్యోగుల ప్రధాన సమస్య అయినా 10 క్రింద జీత భత్యములు మంజూరు చేసే విషయం, రాష్ట్ర వ్యాప్తంగా పేరుకు పోయిన గ్రంథాలయ సెస్సు బకాయిలు విడుదల చేయమని మరియు ఉద్యోగుల హాజరు రోజుకు రెండుసార్లు మాత్రమే వేసుకునేందుకు వెసులుబాటు ఇవ్వమని వారి దృష్టికి తీసుకెళ్లగా వారు తప్పక ఈ విషయమై అధికారులతో మాట్లాడి తప్పక ఒక మంచి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. అనంతరం రెవెన్యూ శాఖా మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ వారిని కూడా ఈ సందర్భముగా కలవడమైనది. వారు తిరుపతి కార్పొరేషన్ నుండి రావలసిన 26 కోట్ల రూపాయల విషయమై కమిషనర్, జిల్లా కలెక్టర్ వారితో వెంటనే మాట్లాడి కొంత మొత్తమును విడుదల చేయిస్తామని తెలిపారు.



# తిరుపతి విమానాశ్రయం అభివృద్ధిలో మరో ముందడుగు

## - ఆధునికత దిశగా తిరుపతి విమానాశ్రయం
## - ఎంపీ మద్దిల గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో విస్తరించిన రన్‌వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. కేంద్ర విమాన యాన శాఖా మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు వర్చువల్‌గా ఈ ప్రారంబోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి




మాట్లాడుతూ ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, డాప్లర్ వెరీ హై ఫ్రీక్వెన్సీ ఓమ్ని-డైరెక్షనల్ రేంజ్, డిస్టెన్స్ మెజర్‌మెంట్ ఎక్విప్‌మెంట్‌తో వంటి ఆధునిక నావిగేషన్ పరికరాల ఏర్పాటు ద్వారా విమానాశ్రయ సేవలు మరింత మెరుగ్గా మారతాయని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ముఖ్యంగా అధునాతన ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ వ్యవస్థ ద్వారా విమాన సర్వీసులు రాకపోకలు మరింత సులబంగా, సురక్షితంగా మారనున్నాయని తెలియజేశారు. "తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్తగా విస్తరణ చేయబడిన రన్ వే, కొత్తగా ఏర్పాటు చేయబడిన అదునాతన వ్యవస్థల వలన పెద్ద విమానాల రాకపోకలకు అనువుగా ఉంటుందని ఎంపీ తెలిపారు. రాయలసీమ జిల్లాల నుంచి గల్ఫ్‌లో పనిచేసే వారి సౌకర్యార్థం తిరుపతి నుంచి నేరుగా కువైట్ విమానం ప్రారంబించాలని, అలాగే తిరుపతి విమానాశ్రయంలో నిర్వహణ, మరమ్మత్తు మరియు సమగ్ర పరిశీలన కేంద్రం (ఎం.ఆర్.ఓ) ఏర్పాటుకి గతంలో రెండు సార్లు టెండర్లు పిలిచారని ఎంఆర్‌ఓ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విమానాశ్రయ అధికారులు, విమానాశ్రయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ముత్యపుపందిరి వాహనంపై కాళీయ మర్ధనుడి అలంకారంలో శ్రీవారు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన గురువారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు కాళీయ మర్ధనుడి అలంకారంలో ముత్యపుపందిరి వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 8 కిలోల గంజాయి పట్టివేత - నిందితుడు అరెస్టు

**సత్యవేడు మేజర్ న్యూస్:** సత్యవేడు పట్టణం ఆంధ్ర సరిహద్దు మాధవపాకం మార్గం వద్ద స్థానిక పోలీస్ అధికారులు 8 కిలోల గంజాయి,మొబైల్ ఫోనుతో పాటు నిందితుడు బాలమురుగన్(43)ను అరెస్ట్ చేశారు.నిందితుడుతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని గురువారం సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి మాట్లాడుతూ మాదర్పాకం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టమన్నారు.ఎర్రటి బ్యాగును చేతిలో పెట్టుకొని అక్కడ ఓ వ్యక్తి తిరుగుతుండగా అనుమానంతో దగ్గరకు పిలిపించుకొని తనిఖీ చేసామన్నారు.దీంతో ఎర్రటి బ్యాగ్లోని గంజాయి బయటపడింది అన్నారు.ఈ నేపథ్యంలో నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేసామన్నారు.వైజాగ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి సత్యవేడు మీదుగా చెన్నైకు వెళ్తున్నట్టు విచారణలో తేలింది అన్నారు. పైగా నిందితుడు బాలమురుగన్ పాండిచ్చేరికి చెందిన వాసిగా గుర్తించామన్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 80000 రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.దీనిపై కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి పేర్కొన్నారు.కాగా నిందితుడు బాలమురుగన్పై వైజాగ్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసులు నమోద యిందన్నారు. గంజాయిని అక్రమంగా తరలించిన, వినియోగించిన చట్టపర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి మత్తులో పడి యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.



# తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా అందరం పనిచేద్దాం: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగర అభివృద్ధే ధ్యేయంగా అందరూ కలసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. అంతకు ముందు డిప్యూటీ మేయర్ గా ఆర్.సి.మునికృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్పొరేటర్లు ఆయన్ను అభినందించారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, అధికారులు హాజరైన కౌన్సిల్ సమావేశంలో ముందు సెక్రటరీ రాధిక బడ్జెట్ ను ప్రవేశపెట్టగా పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం మేయర్ శిరీష తో పాటు కొంతమంది కార్పొరేటర్లు సమావేశం నుండి బయట వెళ్ళారు. 12 గంటలకు జరగాల్సిన అజెండా అంశాల సాధారణ సమావేశంకు మేయర్, కార్పొరేటర్లు రాలేదు. తదుపరి సమావేశం నిర్వహించేందుకు తగినంత కోరం సభ్యులు ఉన్నందున, సీనియర్ సభ్యులైన డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పేరును డిప్యూటీ మేయర్ మునికృష్ణ ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదం తెలిపారు. దీంతో ఆయనకు మేయర్ హోదా కల్పించడంతో కౌన్సిల్ అజెండా పై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా తిరుపతిలో పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో తీసుకున్న కొన్ని అనాలోచిత నిర్ణయాల వలన అభివృద్ధి జరగలేదని అన్నారు.



ఇకనైనా అధికారులు, కార్పొరేటర్లు పార్టీలకు అతీతంగా సమన్వయంతో తిరుపతి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఇటీవల కమిషనర్ మౌర్య స్కావెంజర్స్ కాలనిలో చేసిన అభివృద్ధి పనులు అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. నగరంలో సుందరీకరణ పనులు బాగా చేస్తున్నారని, రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా పూడ్చామని అన్నారు. సమష్టిగా, సమన్వయంతో పనులు చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ప్రజాభివృద్దే ధ్యేయంగా పనులు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అధికారులు చేసే అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు సహకరించాలని అన్నారు. అభివృద్ధి పనులకు తాము ఎప్పుడు బాసటగా నిలుస్తామనీ, వేగంగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

# శక్తి క్షేత్రంలో రెండవ రోజు లక్ష కుంకుమార్చన

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో రెండవ రోజు లక్ష కుంకుమార్చన సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు రెండవ రోజున కుంకుమార్చనకు 151 మంది దంపతులు పాల్గొన్నారు ఉదయాన్నే వేద పండితులు గోవర్ధన శర్మ ఆలయ ప్రధాన అర్చకుడు గంగిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు వివిధ రకాల పూలతో అలంకరణ నిర్వహించారు. అనంతరం లక్ష కుంకుమార్చన ప్రాంగణంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ముందు దంపతులను కూర్చున్న వ్యక్తి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చన అనంతరం ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఉభయ దారులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించి శాలబాలతో సత్కరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అమ్మవారి ఆలయం నందు రెండవ రోజున 151 మంది పాల్గొని కృపకు పాత్రులు అయ్యారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలందించారు.



# వాహన ఉద్గారాలు పరిమితి లోపు మాత్రమే ఉండాలి

## - జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** వాహన ఉద్గారాలు పరిమితి లోపు మాత్రమే ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక రవాణా శాఖాధికారి కార్యాలయంలో తిరుపతి జిల్లాలోని అన్ని పట్టణాల వాహన కాలుష్య తనిఖీ కేంద్రాలకు సంబంధించిన యాజమాన్యం వారి తో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ వాహనాలకు PUCC సర్టిఫికెట్లు జారీ చేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అన్ని రకాల వాహన కాలుష్య తనిఖీ కేంద్రాల క్యాలిబ్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు. పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్ల వివరాలను వాహన వివరాలను విధిగా వాహన పోర్టల్ నందు పొందుపరచవలసిందిగా తక్షణమే ఈ కార్యక్రమం అమలు కావలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మార్చి పదవ తారీకు లోపల పూర్తిచేయాలని ,లేనియెడల వాహన కాలుష్య తనిఖీ కేంద్రాల గుర్తింపు రద్దు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర మోటార్ వాహనాల తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు పరిపాలన అధికారి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ చరణ్ చక్రవర్తి, పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ తదితరులు

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116